


## అడల్ట్స్ ఓన్లీ!



*నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!*

# సత్యభామ

**– జింధ్యం వెంకటేష్ బాబు**

వసుంధర వాకిట్లోకి వచ్చి వీధి చివర వరకూ చూడడం అది మూడోసారి! ఈసారీ ఆమెకు నిరాశే ఎదురైంది. కనుచూపుమేరలో కనిపించలేదు రాజారావు.

'ఛీఛీ! ఏం మగాడో.... ఈ రోజు పెళ్లి రోజు, కాస్త త్వరగా రావయ్యా అంటే ఐదింటికి వెళ్లినవాడు.... ఎనిమిదవుతున్నా అయిపులేదు....'

జడలో మల్లెల పరిమళం మత్తుగా వుంది. స్నానం చేస్తూ వళ్లంతా తడువుకుంటూ రుద్దిన సింథాల్ సోప్ వాసన ఇంకా గమ్మత్తుగా నాసికా పుటాలు తాకుతోంది. ఆమె అభిసారికగా మారి ముప్పావుగంటపైగానే అవుతోంది. 'ఇదిగో పొలంలో మోటారు పంపు స్టార్ట్‌చేసి వస్తానని వెళ్లిన మగాడు ఇంతవరకూ రాలేదు....'

పశువుల కొట్టంలోనుండి పాల చెంబు పట్టుకొచ్చిన పాలేరు రంగన్న ఆ చెంబు ఆమెకు అందిస్తూ ప్రశ్నించాడు. ''అమ్మగోరూ! అయ్యగారింకా రాలేదా?'' అతడు ఆమెవైపు తదేకంగా చూస్తున్నాడు.

''రాలేదు'' జవాబిచ్చి పాల చెంబు పట్టుకుని లోపలికి వెళ్లిపోయింది వసుంధర. పాల చెంబు వంట గదిలో పెట్టి పడక గదివైపు వెళ్తూ అనుకుంది ఆమె. 'రంగన్న పొలంనుండి ఆరింటికే వచ్చాడు. అప్పటివరకూ ఆయన పొలంలోనే వున్నాడు. ఒకవేళ ఆ తర్వాత నీలవేణి ఇంటికి వెళ్లి పోలేదుకదా?...' ఆ ఆలోచనే భరించలేనట్టు ఆమె పెదవులు బిగపట్టింది. అలాగే బెడ్ మీద వాలిపోయింది వసుంధర.

తల దిండుకు హత్తుకుపోయిన ఆమె ఎద పొంగులు ఎత్తుగా పొంగాయి. తమను చేతుల్లోకి తీసుకుని లాలించేవాడు రాడా - అని అవి తనను ప్రశ్నిస్తున్నట్టు అనిపించింది వసుంధరకు.

అంతలో అలికిడి '... ఎవరో వస్తున్నారు... ఇంకెవరు, ఆ మహానుభావుడే అయివుంటాడు....'

అప్పటివరకూ అతడి మీద చూపించాలనుకున్న కోపం ఒక్కసారిగా ఎగిరిపోయింది. ఆమె ఒక్క ఉదుటున లేచి వరండాలోకి పరుగెత్తింది. లోపలికొస్తున్న మనిషిని చూడడంతోనే, పాల పొంగుమీద నీళ్లు చిలకరించినట్టయింది.

''ఏంటే అమ్మాయ్! ఇంత అందంగా తయారయ్యావ్? మొగుడూ పెళ్లాలు ఎక్కడికైనా బయలు దేరారా? - ఏంటి?'' హాలులోకి వచ్చిన ఎదురింటి సరస్వతమ్మ నవ్వుతూ అడిగింది.

'నా ముఖానికి అదొక్కటే తక్కువ'. మనసులోనే అనుకుంటూ, అక్కడే వున్న కుర్చీలో కూలబడింది. ''కూర్చోండక్కా'' ఆమెతో చెప్పింది.

''కూర్చునే తీరిక లేదు. మావారు భోజనానికి కూర్చోబోతూ ఉంటే


ఉంటే చూశాను. నెయ్యి నిండుకుంది. ఈ గిన్నెడు నెయ్యి వుంటే ఇవ్వు. రేపు ఇచ్చేస్తాను.'' వసుంధర తలాడించి, గిన్నె అందుకుని వంట గదిలోకి వెళ్లింది. నెయ్యితోపాటు గ్లాసుతో పాయసంకూడా తెచ్చి ఆమెకిచ్చింది.

''ఏంటి విశేషం''? పాయసం గ్లాసు చూశాక అడిగింది సరస్వతమ్మ.

''ఈ రోజు మా పెళ్లి రోజు. అందుకే కాస్త పాయసం చేశాను.''

సరస్వతమ్మ నవ్వింది. ''ఓహో! ఈ ముస్తాబుకి కారణం అదన్నమాట.

...అయితే ఇంతకీ రాజారావు ఎక్కడ. ఇప్పటికే పడక గదిలోకి దూరి ఉన్నాడా...?




వసుంధర గాఢంగా విశ్వసిస్తూ చెప్పింది. ''పొలం వెళ్లాడు. ఇంకా రాలేదు...''

సరస్వతమ్మ అర్థంకానట్టు అయోమయంగా చూసింది. ''ఇంకా రాలేదా? చీకటి పడ్డాక కూడా పొలంలో ఏం చేస్తున్నాడబ్బా?!!...'' అంతలోనే ఏదో అనుమానం వచ్చినట్టు చెప్పలేక చెప్పింది. ''...కొంపదీసి ఈ రోజు కూడా మీవారు ఆ మొగుడు చచ్చినదాని ఇంట్లో తిష్టవేశాడేమో''

వసుంధర మౌనంగా వుంది.

సరస్వతమ్మనే అంది. ''ఆ ముండ మీ వార్ని భలే పట్టేసిందే అమ్మాయ్'' ఇక అక్కడ వుండీ చేయగలిగింది ఏమీ లేనట్టు ఆమె వెళ్లి పోయింది.

వసుంధర కుర్చీలో కూర్చుని తల వెనక్కు వాల్చింది. ఆమె కనులముందు నీలవేణి కదలాడింది.

★★★

నీలవేణి ఏడేళ్ల క్రితం ఆ పల్లెకు కలిగిన ఇంటికి కోడలిగా వచ్చింది. అప్పట్లో పల్లె మొత్తం ఆమె అందం గురించే చెప్పుకున్నారు. ఆమె అందం ముందు సినిమా తారలు 'బలాదూర్' అనుకున్నారంతా. ఊరంతా అలా అనుకుంటూ ఉంటే, వసుంధరకూ ఆమెనోసారి చూడాలనిపించింది. తిరునాళ్లలో- తన భర్త ఆదినారాయణ రావుతో వచ్చిన నీలవేణిని వసుంధర చూసింది. పద్దెనిమిదేళ్లుంటాయేమో నీలవేణికి. బంగారంతో పోటీపడే మేని ఛాయ, విశాలమైన నేత్రాలు, నునుపైన బుగ్గలు, చిన్న నోరు, ఎర్రని పెదాలు, వంపు తిరిగిన మెడ, మగాళ్లను సవాల్ చేస్తున్నట్టనిపించే ఎత్తయిన ఎద సంపద, అసలు లేదేమో ననిపించే నడుము.... ఊరి వాళ్ల మాటలలో ఏమాత్రం అతిశయోక్తి లేదనిపించింది వసుంధరకు.

ఆడదయివుండి తనే ఆమె అందాన్ని చూస్తూ రెప్పవాల్చడం మర్చిపోయింది.

ఆరేళ్లు గడిచాయి. ఆరేళ్ల సంసార జీవితంలో ఇద్దరు బిడ్డల తల్లి అయింది నీలవేణి. ఆ తర్వాత ఓ రోజు, ఆమె భర్త ఆదినారాయణకు తట్టుకోలేనంత కడుపు నొప్పి వచ్చింది. అపెండిసైటిస్ అన్నారు. అది రెండోసారో మూడోసారో రావడం, హాస్పిటల్‌కు తీసుకువెళుతుంటే దారిలోనే ప్రాణం పోయింది. దాంతో నీలవేణి తెల్లచీర కట్టలేదుగానీ, బొట్టూ, పూలూ పెట్టడం మానేసింది.

ఆమె అమ్మానాన్నలు తమ ఇంటికి తీసుకు వెళ్లేందుకు వస్తే, అత్తమామలనూ - ఆ పల్లెనూ వదిలి రానని తెగేసి చెప్పింది. పిల్లలను చూసుకుంటూ పొలం పనులు తనే అజమాయిషీ చేయసాగింది.

వయసులో వున్న అత్యద్భుత సౌందర్యం తోడులేని ఒంటరి అయ్యేసరికి, ఊరిలోని కుర్రకారంతా ప్రయత్నాలు ప్రారంభించారు. కానీ నీలవేణి ఏ కుర్రాడి వలలోనూ పడలేదు. ఆమెను నలభై ఏళ్ల రాజారావు ఎలా ఆకర్షించాడో తెలియదు. అదే సృష్టి విచిత్రం!

★★★

రాజారావు తరచుగా ఆ ఇంటికి వెళ్లి వస్తుంటాడు. ఆమెకా విషయం తెలిసిన కొత్తలో గట్టిగా దెబ్బలాడేది. ఇప్పుడూ అప్పుడప్పుడు పోట్లాడుతోంది.

కాకపోతే, ఈ రోజు పెళ్లి రోజు.... పదమూడో పెళ్లి రోజు. ఈ రోజు కూడా ఆయన అనధికార గృహాంతరమున ఆనందోత్సాహాలతో తేలియాడుతూ తనను నిర్లక్ష్యం చేస్తున్నాడన్న అక్కసు, అత్యంత కోపాన్ని తెప్పిస్తోంది. 'ఈరోజు తాడోపేడో తేల్చుకుంటాను' మనసులోనే అనుకుందామె.

రాత్రి తొమ్మిదయింది.... పదయింది.... పదకొండు..... పన్నెండు......

గంటగంటకూ ఆమె కోపం పెరిగిపోతూనే వుంది.

రెండవుతుండగా వచ్చాడు రాజారావు. అప్పటికి వసుంధర అలక పాన్పు ఎక్కేసి వుంది.

అతడు శయన మందిరంలో ప్రవేశించి, బెడ్‌మీద కూర్చుంటూ ఆమె నడుము వంపు మీద చెయ్యి వేశాడు. ''వసూ'' అన్నాడు మెల్లగా.

జవాబు రాలేదు.

అతడి చెయ్యి వీణను శ్రుతి చేసినట్టు, కాసేపు నడుము మీద ముడతల్ని సరిచేశాక జఘనభాగం చేరుకుంది.

అప్పుడు కదిలిందామె. అతడి చెయ్యి దూరంగా విసిరి కొడుతూ కసిరినట్టు అంది ''నన్ను తాకొద్దు...''

అతడు ఆమెను ప్రసన్నం చేసుకోవాలని చాలా ప్రయత్నించాడు. కానీ అతడి ప్రయత్నాలు ఫలించలేదు.

కిటికీలోంచి దొంగచాటుగా, వారిద్దరి కలయికనూ చూడాలనుకున్న చంద్రుడు ఆ కోరిక తీరకుండానే అదృశ్యమయ్యాడు.

★★★

రోజులానే ఆమెకు ఆరింటికి మెలకువ వచ్చింది. లేచి కూర్చుంటూ పక్కకు చూస్తే, రాజారావు బెడ్‌మీద ఓ మూలకు ముడుచుకుని పడుకుని కనిపించాడు. అతడిని అలా చూసేసరికి ఆమె గుండెల్లోంచి జాలి తన్నుకొచ్చింది. పెళ్లి రోజు అతడిని బాధ పెట్టడం తనకూ బాధగా అనిపించింది. అంతలోనే గత

## A జోక్స్

**వయసు**

''అతనిలో ఏముందని పెళ్లి చేసుకుంటానంటున్నావు?''

''ఆయనకేం నాన్నా? లెక్కలేనంత ఆస్తి, చాలా పొలాలు, ఎన్నో ఫ్యాక్టరీలు వున్నాయి''

''కానీ, అతని వయసు నాకన్నా ఎక్కువే కదమ్మా?''

''వయసుదేముంది నాన్నా! ఆయన దగ్గర వయసులో వున్నవారు ఎంతో మంది పనిచేస్తున్నారుగా''

- తిరుమలరాజు రఘువర్మ (దేవుపల్లి)

★★★

**పర్వతం**

''మేడమ్! ఈ సమయంలో మీరే నాకు కొండంత అండ'' అన్నాడు శ్రీనాథ్.

''ఇంకా నయం పర్వతం అన్నావు కాదు'' అంది శ్రీదేవి.

''అంటే?''

''ప్రక్కింటి సూర్య పర్వతం ఎక్కి రికార్డు సృష్టించాలనుకుంటున్నాడు''

- సునాద్ (ర్యాలి)

# థాయ్‌లాండ్‌లో బ్రహ్మదేవుడు

మహాశివుని శాపంవల్ల బ్రహ్మదేవుడికి భూలోకంలో ఎక్కడా గుళ్లూ, పూజలు వుండవనేది పురాణ గాథ. కానీ మన దేశంలో ఒకటీ అరా బ్రహ్మదేవుడి గుడులు వున్నాయి. అయితే అవి అంత ప్రసిద్ధి చెందినవి కావు.


ఇతర దేశాల సంగతి తెలియదుగానీ థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్ బ్రహ్మదేవుడంటే మహా గురి. బహుశా కొన్ని వందల సంవత్సరాల క్రితమే భారతీయులు థాయ్‌లాండ్‌కి వెళ్లి స్థిరపడడంవల్ల ఈ సంప్రదాయం ప్రారంభమయ్యిందేమో తెలియదుగానీ-

థాయ్‌లాండ్‌లో బ్యాంకాక్‌లో ఈ ప్రదేశాన్ని ఐరావన్ పర్యాటక స్థలం అంటుంటారు. ఇది థాయ్‌లాండ్‌లోనే కాకుండా విదేశాల్లో కూడా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదేశం ఐరావన్ పర్యాటక స్థలం అంటుంటారు. ఈ ప్రదేశం ఐరావన్ హోటల్ అనే ఫైవ్‌స్టార్ సమీపంలో ఉంది.

ఈ పూజా మందిరంలో బ్రహ్మదేవుడి విగ్రహం చూపరులను ఆకట్టుకునేలా వుంటుంది. థాయ్ భాషలో ఈ దేవుడికి ఫ్రాపుమ్ అంటారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఈ ఆలయంలో పూజలు చేస్తూనే వుంటారు. మరోవైపు బ్రహ్మదేవుడిని ఆరాధిస్తూ థాయ్ సంప్రదాయ రీతిలో నృత్య కార్యక్రమాలు సాగుతూనే వుంటారు.

బ్రహ్మదేవుడిని ఏది కోరుకుంటే అది నెరవేరుతుందని థాయ్ ప్రజల విశ్వాసం. ఆ కోరిక తీరితే వచ్చి నృత్యం చేస్తారు.



ఈ ఆలయాన్ని సందర్శించడానికి సింగపూర్, హాంకాంగ్, తైవాన్, అమెరికా, ఇతర యూరప్ దేశాల నుంచి సందర్శకులు వస్తుంటారు. వారికి ఈ నృత్య సన్నివేశం మనోహరంగా సాక్షాత్కరిస్తుంది.

వేసవి అయినా వానాకాలమయినా ఈ నృత్యారాధన మాత్రం ఆగదు. దారినపోయే వందలాది వాహనాలుకూడా ఈ నృత్యం తిలకించడానికి ఆగిపోతుంటాయి.

థాయ్ పురాణాల ప్రకారం బ్రహ్మదేవుడి ఏనుగు ఐరావతం (ఐరావనం అంటారు వాళ్లు). పైగా తెల్లటి ఏనుగుని థాయ్ ప్రజలు శుభ సూచకంగా భావిస్తారు. పూజా స్థలంలో టేకు కర్రలతో తయారుచేసిన రకరకాల తెల్లటి ఏనుగులు దర్శనమిస్తుంటాయి.

ఈ ప్రదేశంలో ఎంత ఖర్చు పెడతారో అంతకు రెట్టింపు మొత్తం లభిస్తుందని చైనీయుల విశ్వాసం.

శివుడు పార్వతీదేవితో కలసి ప్రళయ కాలంలో శివతాండవం చేస్తాడని, విష్ణుమూర్తి కృష్ణావతారంలో గోపికలతో నృత్య వినోద కార్యక్రమాల్లో పాల్గొన్నాడని, త్రిమూర్తుల్లో ఆ ఇద్దరు దేవుళ్లకు నృత్యం మీద అంత అభిరుచి, ప్రవేశం వున్నప్పుడు బ్రహ్మదేవుడికి కూడా నృత్యంపట్ల ఆసక్తి వుండి తీరుతుందని థాయ్ దేశీయుల వాదన.

అందుకే నృత్యంతో తాము మొక్కులు తీర్చుకుని బ్రహ్మదేవుడిని ప్రసన్నం చేసుకున్నామని చెబుతుంటారు.

-విమాల్న

రాత్రి అతడు ఆలస్యంగా ఇంటికొచ్చాడన్న విషయం గుర్తుకు రావడంతోనే, జాలి స్థానంలో కోపం పొంగుకొచ్చింది. ఆమె బెడ్ దిగి చరచరా బయటకు నడిచింది.

వీధి తలుపు తీస్తుంటే, అప్పుడే రంగన్న లోపలికొస్తూ కనిపించాడు. అతడు ఆమెను చూసి దగ్గరగా వచ్చాక కాస్త ఇబ్బందిగానే అడిగాడు.

''అమ్మగోరూ! రాత్రి... రాత్రి అయ్యగోరు ఇంటికొచ్చారా?''

''ఆ! రాత్రి రెండింటికి వచ్చారు'' జవాబు చెప్పాక అడిగింది ''ఎందుకడిగావు?''

''అదికాదమ్మగోరూ! నిన్న సాయంత్రం నీలవేణి గారిని పాము కరిచిందట. అసలు ప్రాణం పోవలసిందట. కానీ సమయానికి మన అయ్యగారు డాక్టర్ దగ్గరకు తీసుకు వెళ్లడంతో ప్రమాదం తప్పిందట.... ఒక వేళ అయ్యగారు రాత్రంతా అక్కడే వుండిపోయారేమోనని...''

వింటున్న ఆమె మెదడు కొద్ది క్షణాలపాటు స్తంభించిపోయింది. 'అంటే.. అంటే రాత్రి ఆయన ఆలస్యంగా రావడానికి కారణం అదన్నమాట. తనింకా ఆయన నీలవేణి కౌగిలిలో ఉండి లోకంతోపాటు తననూ మరిచిపోయాడని ఎంతగా విలవిలలాడిపోయింది?!.

**ఆమె చప్పున పడక గదిలోకి వెళ్లింది. రాజారావు మెడ చుట్టూ చేతులువేసి బుగ్గలమీద ముద్దు పెట్టుకుంది. ఆ స్పర్శకు అతడు మెల్లగా వెల్లకిలా తిరిగాడు. బద్ధకంగా కళ్లు విప్పాడు. దగ్గరగా భార్య ముఖం కనిపించింది. అతడు అయోమయంగా ఆమె ముఖంలోకి చూస్తుండగానే, చప్పున పెదవులను దొరకపుచ్చుకుంది. ''ఏయ్ ఉదయాన్నే ఏమిటిది?'' అందామంటే నోరు తెరిచే అవకాశం లేకుండా పోయింది అతడికి. ఆపై శ్రమపడవలసిన అవుసరం అతడికి లేకుండా పోయింది. ఆమె అలసిసొలసి అతడి ప్రక్కన వాలిపోయింది.**

ఆమె చప్పున పడక గదిలోకి వెళ్లింది. రాజారావు మెడ చుట్టూ చేతులువేసి బుగ్గలమీద ముద్దు పెట్టుకుంది. ఆ స్పర్శకు అతడు మెల్లగా వెల్లకిలా తిరిగాడు. బద్ధకంగా కళ్లు విప్పాడు. దగ్గరగా భార్య ముఖం కనిపించింది. అతడు అయోమయంగా ఆమె ముఖంలోకి చూస్తుండగానే, చప్పున పెదవులను దొరకపుచ్చుకుంది. ''ఏయ్ ఉదయాన్నే ఏమిటిది?'' అందామంటే నోరు తెరిచే అవకాశం లేకుండా పోయింది అతడికి. ఆపై శ్రమపడవలసిన అవుసరం అతడికి లేకుండా పోయింది. ఆమె అలసిసొలసి అతడి ప్రక్కన వాలిపోయింది.

రాజారావు గాఢంగా విశ్వసిస్తూ, ఆప్యాయంగా ఆమె కురులలోనికి వేళ్లు పోనిస్తూ అడిగాడు. ''వసూ! ఉన్నట్టుండి ఎందుకింత మూడ్ వచ్చిందో తెలుసుకోవచ్చా?''

''రాత్రి మిమ్మల్ని అపార్థం చేసుకున్నానని ఇప్పుడే తెలిసింది.'' తనకు రంగన్న చెప్పిన విషయం అతడి చెవిన వేసింది.

రాజారావు ఆమెవైపు అదోలా చూశాడు. ఆ క్షణం అతడికి 'సత్యభామ' గుర్తుకొచ్చింది. శ్రీకృష్ణుడికి అష్ట భార్యలున్నారన్న బాధకన్నా, తన దగ్గరకు రావడం లేదన్న బాధనే సత్యభామకు ఎక్కువట. ఆ బాధనే ఆమె కోపంగా మలుచుకుని అతిడి మీద ప్రదర్శించేది. ఆడదాని మనసు తెలిసిన కృష్ణపరమాత్మలవారు ఆమెను మెల్లగా మచ్చిక చేసుకునేవారుట.

వా స్తవంలో కూడా ఈ దేశంలో నేటికీ సత్యభామలే ఎక్కువగా వున్నారు!' అతడు మనసులోనే అనుకున్నాడు. ★